క్లుప్తంగా

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న సర్పంచ్ కరుణశ్రీగిరిధర్‌రెడ్డి

నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవా కార్యక్రమాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులతరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు రజిత, నకిరేకంటి సరిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుడు గడ్డం శేఖర్ ఇటీవల గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో మంగళవారం ఆయనను తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ పరామర్శించారు. అతడి చికిత్స కోసం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ బైరబోయిన సైదులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న గుండగాని సోమేష్‌గౌడ్

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 24న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. సీఎం సభ విజయవంతానికై మంగళవారం అర్వపల్లిలో పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వల్లపు గంగయ్య, బొడ్డు రామలింగయ్య, బైరబోయిన రామలింగయ్య, కొప్పుల సోమిరెడ్డి, పొట్టిపాక సైదులు, పులిచెర్ల ప్రభాకర్, కదారి నరేష్ పాల్గొన్నారు.

టీపీయూఎస్ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

చివ్వెంల : రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్ కోరారు. మంగళవారం చివ్వెంల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఎనిమిదేళ్లుగా బదిలీలు, 5 సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి, బైరు తిరుమలేష్, బట్టిపల్లి సాయికుమార్, పోతుగంటి శ్రీనివాస్‌రావు, రాంబాబు, రజిని, సుజాత, వరలక్ష్మి, సుజాత దేవి, నిర్మల, మాధవి, పరిమళ రాణి, పద్మ, రూప్సీ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ సాగుకు వెనకడుగు

- వరి, పత్తి పంటలపైనే రైతుల ఆసక్తి



ఆత్మకూరులో సాగవుతున్న పత్తి చేను

ఆత్మకూర్ (ఎస్) : మండలంలో ప్రత్యామ్నాయ (ఆరుతడి) పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపడం లేదు. ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు రావడం, వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువుల్లో నీళ్లు ఉండటంతో నాన్ ఆయకట్టు ప్రాంతమైన ఆత్మకూరు మండలంలో గత మూడు సంవత్సరాలుగా రైతులు వరిసాగుకు మొగ్గుచూపుతున్నారు. అదే విధంగా మండలంలో సారవంతమైన నల్లరేగడి భూములు ఉండటంతో వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి సాగుపై ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కోతుల బెడదతో వరి, పత్తి పంటల సాగు చేపడుతున్నారు.

గతంలో ఆత్మకూరు మండల పరిధిలో సంప్రదాయ పంటల సాగు ఎక్కువగా ఉండేది. పెసర, జొన్న, కంది, వేరుశెనగలతో పాటు మంచి శెనగ, పొద్దు తిరుగుడు సాగుచేసేవారు. కానీ ఈ పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, కోతుల, పిట్టల బెడద, పనిభారం ఎక్కువ అవుతుండటం తదితర కారణాల వల్ల రైతులు ఈ పంటల సాగుకు ఆసక్తి చూపడంలేదు. దీంతో మండలంలో ఎక్కువ శాతం వరి, పత్తి పంటలే సాగులో ఉన్నాయి. కంది, పెసర, వేరుశెనగ, జొన్న పంటల సాగుకు మొగ్గుచూపాలని వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నా రైతులు ఈ పంటల సాగుకు ముందుకు రావడం లేదు. ఆరుతడి పంటలసాగు పూర్తిగా మర్చిపోయే పరిస్థితి వస్తోంది. ఆరుతడి పంటల సాగుకు అధికారులు రైతులను మరింతగా చైతన్య పర్చాల్సి ఉంది. కాగా ఈ సంవత్సరం మండలంలో వరి 25240 ఎకరాలు, పత్తి 8500 ఎకరాలు, పెసర 24 ఎకరాలు, వేరుశెనగ 10, కంది 5 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

కోతుల బెడద కారణంగానే..

గతంలో పెసర, వేరుశెనగ పంటలను కనీసం నాలుగు ఎకరాల్లో సాగుచేసేవాళ్లం. కానీ గత మూడు సంవత్సరాలుగా కోతుల బెడద ఎక్కువైంది. వేరుశెనగ పంటను సాగుచేస్తే కోతులు పీకేస్తున్నాయి. తప్పని పరిస్థితుల్లో వేరుశెనగ బదులు పత్తి వేస్తున్నాం.



– విసవరం రాంరెడ్డి, రైతు, ఆత్మకూరు

ఆరుతడి పంటలతో ఆదాయం

మండలంలో ఆరుతడి పంటల సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయి. రైతులు పెసర, కంది, వేరుశెనగ, జొన్న, మొక్కజొన్నలను సాగుచేసి అధిక ఆదాయం పొందవచ్చు. ఈ పంటలకు మార్కెట్లో డిమాండ్ ఉంది.



– దివ్య, మండల వ్యవసాయ అధికారి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నాగారం : సైబర్‌నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ ఐ.ముత్తయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు రోజు, రోజుకూ కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌లు చేసి తమ బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వరాదన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ వస్తే 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా షీ టీమ్స్, మహిళల భద్రత, 100డయల్, సోషల్ మీడియా తదితర అంశాల గురించి పోలీస్ కళాజాతా బృందం ఆధ్వర్యంలో వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ హెడ్ కానిస్టేబుల్ జాఫర్, పాఠశాల ప్రిన్సిపల్ ఆసియా జబీన్, పోలీస్ సిబ్బంది బత్తిని శ్రీనివాస్, సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి

దాడులు చేయడం హేయమైన చర్య

తిరుమలగిరి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇతర పార్టీల నాయకులపై దాడులు చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య అన్నారు. మంగళవారం తిరుమలగిరిలో రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తుండగా బీఆర్‌ఎస్ నాయకులు దాడులు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, పాలకుర్తి రాజయ్య, గంట అమరేందర్‌రెడ్డి, హఫీజ్, యుగేందర్, జమ్మిలాల్, శ్రీను, లింగయ్య, కృష్ణ, అబ్బాస్, ఉపేందర్, రాకేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న గురుకుల ఉపాధ్యాయులు

చివ్వెంల: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మినీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మినీ గురుకులంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బోధన సిబ్బందికి రూ.31 వేలు, బోధనేతర సిబ్బందికి రూ.22 వేలు, అకౌంటెంట్‌కు రూ.20 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు. ఈ ధర్నాకు డీటీఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.లక్ష్మి, బి.పద్మ, ప్రతిభ, శ్రీలత, రాజేశ్వరి, సుజాత, బుజ్జి, సంధ్య పాల్గొన్నారు.

21న డీఈఓ కార్యాలయం ముట్టడి

దురాజ్‌పల్లి : ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ, టెక్నో, ఈ టెక్నో పేర్లతో వేలాది ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 21న డీఈఓ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో అక్రమాలకు అదుపు లేదని అన్నారు. డీఈఓ అశోక్ కుమార్, ఏడీ శైలజకు తెలిసే శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతోందన్నారు. పాఠశాలను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించినా డీఈఓ, ఏడీలు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో యశ్వంత్, యాకన్న, గోపి, వినోద్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అర్వపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

తిరుమలగిరి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికులు తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంగారాం, సైదులు, వెంకన్న, లింగయ్య, ఉప్పలయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీ జరిపి తిరుమలగిరిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జేడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

నూతనకల్ : తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం మండల కేంద్రంలో భిక్షాటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారోబార్‌ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్యతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బిక్కేరు వాగులో ఇసుక తవ్వకాలు నిలిపివేయాలి

తిరుమలగిరి : మండల పరిధిలోని బిక్కేరు వాగులో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఇసుక పరిరక్షణ సమితి సభ్యులు కోరారు. ఇసుక పరిరక్షణ యాత్ర మంగళవారం భువనగిరి నుంచి తిరుమలగిరికి చేరింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, రైతుల బోర్లు ఎండిపోతున్నాయని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండుల సామేల్, భూపతి వెంకటేశ్వర్లు, చేడె చంద్రయ్య, మల్లయ్య యాదవ్, పులుసు సత్యం, ప్రభాకర్, బందెల సోమయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం



చివ్వెంలలో దిష్టి బొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మద్దిరాలలో దిష్టి బొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తిరుమలగిరి : రాహుల్‌గాంధీపై మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేడ్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, అమరేందర్‌రెడ్డి, హఫీజ్, అబ్బాస్, ఉపేందర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని సూర్యాపేట-ఖమ్మం రహదారిపై సీఎం కేసీఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు.

నూతనకల్ : రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కొప్పుల కృష్ణారెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళవెంకన్న, కట్టా మల్లారెడ్డి, జటంగి గణేష్, బొడ్డుపల్లి అంజయ్య, గుగులోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : రాహుల్‌గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శిగ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెమ్మికల్‌లో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆద్దంకి జానమ్మ, పాండునాయక్, కాంగ్రెస్ నాయకులు భరత్, మూల ఎల్లయ్య, తంగెళ్ల వీరారెడ్డి, నర్సిరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చింది రాహుల్‌గాంధీ కుటుంబమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో కేసీఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బర్పటి ఉపేందర్, జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లసెల్లి సురేష్‌గౌడ్, పాశ అమృతమల్లు, రేసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్లులో కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న నాయకులు



నూతనకల్‌లో దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తిరుమలగిరిలో దిష్టి బొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఘనంగా మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేటలో మంత్రికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు, పాల్గొన్న నాయకులు



సూర్యాపేటలో మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, ఎస్పీ



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సూర్యాపేటలో అన్నదానం చేస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ్య

మొక్క నాటిన మంత్రి



మొక్క నాటి నీళ్లు పోస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపు మేరకు మంత్రి జగదీశ్‌రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో తన సతీమణి సునీతతో కలిసి మొక్కలు నాటారు.

సూర్యాపేట : మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లు మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మంత్రి కట్ చేశారు. అనంతరం పట్టణంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భారీ ఎత్తున పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పూలబొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్యాపేటలో వాడవాడలా..

సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, వాడవాడలా సేవాకార్యక్రమాలు చేపట్టారు. వేడుకల్లో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, కక్కిరేణి నాగయ్య, గండూరి కృపాకర్, ముస్లిం మైనార్టీ నాయకురాలు సల్మా తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాసరబాద గ్రామంలో మంత్రి తనయుడు వేమన్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ కక్కిరేణి నాగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ క్రాస్ రోడ్డు వద్ద..

సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వద్ద మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం, సామిల్, టింబర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు తాడోజు నరేంద్రచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, శ్రీపాద భాస్కరచారి, లక్ష్మాచారి, శ్రవణ్, సైదాచారి, ఉపేంద్ర, రవీంద్రచారి, జానకిరాములు, బ్రహ్మచారి, శ్రీనివాసాచారి, మురళి, అజయ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మంత్రి తనయుడు వేమన్‌రెడ్డి

మంత్రి జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కళాశాల ఆవరణలో మంత్రి తనయుడు వేమన్‌రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మంత్రి కార్యదర్శి డీఎస్పీ శర్మ, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్, ఫార్మసీ కళాశాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. రామదాస్, ప్రిన్సిపల్ ఆచార్య ఆడెపు రమేష్, దేవులపల్లి వినయ్, దేవరాజు, కిషోర్, నీలమ్మ, వెంకన్న, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెమ్మికల్లు దండుమైసమ్మ ఆలయం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేడుకల్లో జెడ్పీవైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, బత్తుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ ధరావతు కుమారిబాబు నాయక్, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్‌లు జూలకంటి సుధాకర్ రెడ్డి, కలకొండ కరుణ శ్యాంసన్, భద్రు నాయక్, గుగులోతు కవిత, నాయకులు ప్రగడ నర్సింహారావు, పబ్బు సైదులు, పబ్బు నాగయ్య, షేక్ దస్తగిరి, రావిచెట్టు సత్యం, మున్న సైదులు, కలకొండ రాంబాబు, గోగుల ఈదయ్య, షేక్ నాగులు మీరా, కలకొండ మల్లయ్య, యాకుబ్, పబ్బు అంజయ్య, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, మార్కెట్ చైర్మన్ కె.స్రవంతి, రవీందర్, బత్తుల శ్రీను, సరిత, ప్రియలత, తిరుమని యాదగిరి, నరోత్తమ్‌రెడ్డి, యాకూబ్ పాల్గొన్నారు.

నాగారం : మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాగారం మండల పరిధిలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, మార్కెట్ వైస్ చైర్మన్ యరాల రాంరెడ్డి, గుంటకండ్ల ముకుందారెడ్డి, పాదిల రమేష్, కేశగాని అంజయ్య, ఈదుల కిరణ్‌కుమార్, కన్నెబోయిన మల్లేష్, చిప్పలపల్లి సోమయ్య, చిప్పపల్లి మల్లేష్, వేణుగోపాల్‌రెడ్డి, యాదగిరి, రమేష్, మల్యాల అశోక్, సైదులు, గంగయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్నగౌడ్, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంతో పాటు దోసపహాడ్, అనంతారం, అనాజిపురం, చీదెళ్ల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీటీసీ మామిడి అనిత, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, వల్లపు గంగయ్య, బైరబోయిన రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్, గుండగాని రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు, ఆకుల ఉప్పలయ్య, సూరినేని నర్సింహారావు, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



సూర్యాపేటలోని 28వ వార్డులో..



తిరుమలగిరిలో..

సంక్షిప్తంగా..

ఈవీఎం ప్యాడ్‌ల వినియోగంపై అవగాహన

మద్దిరాల : రెవెన్యూ అధికారులు మండల కేంద్రంలోని ప్రజలకు మంగళవారం ఈవీఎం ప్యాడ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామారావు, ఆర్ఐ వహీద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వెలిశాలలో వైద్యశిబిరం

తిరుమలగిరి : తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని వెలిశాల గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు గడ్డం కిరణ్, వెంకన్న, రాములు, సుమన్, రవీందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలుచేయాలి

తిరుమలగిరి : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఐక్య ఉపాధ్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ ఆనంద్‌భాస్కర్, సీహెచ్.సోమయ్య, టీఎల్ఎన్.చారి, ఎస్.సోమయ్య, వీరు, ఎల్లయ్య, అంజయ్య, హుస్సేన్, యాదయ్య, సైదులు, నాగయ్య, నాగు పాల్గొన్నారు.

20న నులిపురుగుల నివారణ కార్యక్రమం

నాగారం : ఈ నెల 20 నుంచి నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణకు మాత్రల పంపిణీపై ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి, అంగన్‌వాడీలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాంకిషన్, సూపర్‌వైజర్ వినోద, వైద్యసిబ్బంది యాదగిరి, గుంటకండ్ల ప్రవీన్‌రెడ్డి, శోభ, తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రం సందర్శన

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని తుంగతుర్తిలోని గురుకుల విద్యాలయ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. క్షేత్రంలో సూర్యనారాయణస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అలాగే కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్తూపాలను దర్శించుకున్నారు. విద్యార్థులకు క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌రెడ్డి క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ పాల్గొన్నారు.